# SOCIAL STUDIES

BEST SOCIAL TEACHER

కృష్ణ గీతిక
పబ్లికేషన్స్

## CCE MODEL

## PROJECT

# FORMATIVE ASSESSMENT RECORD

NAME : K. SAI RASHMIKA REDDY

CLASS : X

ROLL NO: 41

SECTION : A

MEDIUM: TELUGU MEDIUM

SCHOOL NAME: ZPP HIGH SCHOOL, GORRIPUDI, E.G.Dt.,

SUBJECT TEACHER NAME: Smt. DEEKSHITULA VANI PRABHA

# PROJECT WORK ప్రాజెక్టుపని

| GRADING | | | |
|---|---|---|---|
| A1 | 10 | C1 | 6 |
| A2 | 9 | C2 | 5 |
| B1 | 8 | D1 | 4 |
| B2 | 7 | D2 | 0-3 |

Priliminary Information/ప్రాథమిక సమాచారం :

Name of the Student/విద్యార్థి పేరు : K.S. RASHMIKA REDDY

Class/తరగతి : X

Roll No./రోల్ నెంబరు : 41

| | Collection of Data సమాచార సేకరణ | Project Report నివేదిక తయారీ | Presentation ప్రదర్శన | Total Marks మొత్తం మార్కులు | Grade గ్రేడు |
|---|---|---|---|---|---|
| Marks Allotted కేటాయించిన మార్కులు | 03 | 04 | 03 | 10 | |
| Marks Obtained పొందిన మార్కులు | | | | | |

Name of the Unit/యూనిట్ పేరు : 7. ప్రజలు - నివాస ప్రాంతాలు.

Title of the Project/ప్రాజెక్ట్ పేరు : నివాస ప్రాంతాలు ఎక్కడ ఎక్కువగా ఏర్పడతాయి? (page no. 88 - Lsn. no. 7)

Project Number/ప్రాజెక్ట్ సంఖ్య : 3.

Type of Project/ప్రాజెక్ట్ స్వరూపం : Group/Individual వ్యక్తిగత కృత్యం/గ్రూపు కృత్యం

Date of Project assigned/ప్రాజెక్ట్ ఇచ్చిన తేది : 16/10/17

Date of Project Submission/ప్రాజెక్ట్ సమర్పించిన తేది : 20/10/17

BEST SOCIAL TEACHER

Name of the Group/గ్రూప్ పేరు : -

Members in the Group/గ్రూప్ లోని విద్యార్థుల పేర్లు :

| Sl.No. | Name of the Student/విద్యార్థి పేరు | Work assigned/కేటాయించిన పని |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

## Title of the Project/ప్రాజెక్టు పేరు

నివాస ప్రాంతాలు ఎక్కడ ఎక్కువగా ఏర్పడతాయి?

## Introduction/పరిచయం

నివాస ప్రాంతంగా ఒక ప్రదేశం మారాలంటే సమయం పడుతుంది. విద్య, మతపరమైన అంశాలు, వ్యాపారం, వాణిజ్యం వంటి అన్ని సదుపాయాలూ అందుబాటులో ఉండే ప్రాంతాలు త్వరగా నివాస ప్రాంతాలుగా అభివృద్ధి చెందుతాయి. వీటికి భౌగోళిక స్వరూపం, శీతోష్ణస్థితి వంటి ప్రకృతి వనరులన్నీ కూడా సహకరిస్తే అవి మంచి పట్టణాలుగా, జనసాంద్రత కల నగరాలుగా రూపుదిద్దుకుంటాయి.

## Aim of the Project/ప్రాజెక్టు లక్ష్యం

మా ఊరు తూర్పుగోదావరి జిల్లాలోని గొర్రిపూడి గ్రామం. ఈ గ్రామం ఆధారంగా నివాసాలు ఎక్కువగా ఎక్కడ ఏర్పరుచుకుంటారో పరిశీలించుట, పేజి నెం. 88 లో ఇచ్చిన ఈ ప్రాజెక్టు పట్టిక చేసి చూసి, ఊరు మొత్తం తిరిగి క్షేత్ర పర్యటన (field work) ద్వారా ఎటువంటి చోట్ల ఎక్కువ ఇళ్లు ఉన్నాయో పరిశీలించి, దానిని నమోదు చేయుట, ఎటువంటి ప్రాంతాలు మంచి నివాస ప్రాంతాలుగా మారతాయో గమనించుట నా ప్రాజెక్టు లక్ష్యం.


KAKINADA - DRAKSHARAMAM ROAD
GORRIPUDI
GOLLAPALEM
BAR
FARMS
FARMS
MPPS
PHC
PANCHAYAT
WATER
RESIDENCES
SHOPS

* ప్రజాసౌకర్య ప్రదేశాలు అత్యధికంగా ప్రజలకు వీలుగా ఉండే ప్రదేశంలో ఉన్నాయా?

* అవును. షాపింగ్ కాంప్లెక్సులు, బట్టల షాపులు, స్కూల్స్, హాస్పిటల్స్ ప్రధాన రహదారి (main Road) ని ఆనుకునే ఉన్నవి. ఇది చిన్న ఊరు కాబట్టి ఈ ప్రాంతాలకు చేరుకోవడానికి రవాణా సౌకర్యాలు కూడా అవసరం లేదు.

* స్థానిక బజారులను కనుగొనడంలో ఏమైనా పద్ధతి ఉందా?

* స్థానిక బజారును కనుగొనడం అంత కష్టమైన పని ఏమీ కాదు. జనావాసాలకు మధ్యలోనే ఉన్నప్పటికీ చూడగానే బజారు అన్న విషయాన్ని గుర్తించగలం. ప్రత్యేకమైన పద్ధతి అంటే ఎక్కువ జనంతో రాత్రి పదిగంటల వరకూ సందడి నెలకొని ఉంటుంది. ఇరుకు ఇరుకుగా ఉండే చిన్న చిన్న షాపుల ముందు జనం నిలబడి ఉంటారు. వ్యాపారం కూడా బాగానే సాగుతుంది.

* ఇళ్ళు గుంపులుగా ఉన్నాయా? - వాటికి ప్రధాన రహదారికి అనుసంధానం ఉందా?

* అవును. ఇళ్లు గుంపులు గుంపులుగానే ఉన్నాయి - ప్రధాన రహదారి నుంచి సన్నటి తారు రోడ్లతో ఈ వీధులన్నీ ప్రధాన రహదారికి అనుసంధానించబడి ఉన్నాయి.

అక్కడక్కడా పొలాల్లోకి వెళ్లే కచ్చారోడ్లు ఉన్నప్పటికినీ అవి కూడా ట్రాక్టర్లు సులువుగా తిరగడానికి వీలుగా నీరు నిలవకుండా ఎత్తుగా నిర్మించబడి ఉన్నాయి.

* ఎంపిక చేసిన ప్రాంతంలోని ప్రజలతో మాట్లాడి 20 సంవత్సరాలలో వచ్చిన మార్పులను, వాటికి గల కారణాలను తెల్సుకోండి :

* పెదపుంత మెయిన్ సెంటర్‌లో ఆయాగా పనిచేస్తున్న సీతమ్మను ఈ విషయమై ఇలా ప్రశ్నించాను :

1. నీవు ఈ ఊరిలో ఎన్ని సంవత్సరాలుగా నివసిస్తున్నావు?

జ. 30 సంవత్సరాలు.

2. 20 సంవత్సరాలలో ఏమైనా మార్పులను గమనించావా?

జ. చాలా మార్పులు వచ్చాయి. 20 సంవత్సరాలకి ఇప్పటికి ఊరు రూపు రేఖలు మారిపోయాయి. సిమెంటు రోడ్లు వేసారు. ఇది వరకు కిరాణా సామాను కూడా గొల్లపాలెం వెళ్లి తెచ్చుకోవలసి వచ్చేది. ఇప్పుడు ఇక్కడే బట్టలు, సెల్ ఫోన్లు అమ్మే షాపులు కూడా వచ్చాయి.

3. జనాభా ఏమైనా పెరిగారా?

జ. చాలా. ఇదివరకు అక్కడక్కడా ఉండే ఇళ్లు ఇప్పుడు వీధులు, కాలనీలుగా మారాయి. బజారు చుట్టూ ఉన్న వీధుల్లో ఉద్యోగస్తులు, రైతులు, షాపుల వ్యాపారస్తులు నివాసాలు ఏర్పాటు చేసుకోవడంతో అక్కడ రద్దీ బాగా పెరిగింది.

4. ఈ మార్పులన్నిటికి కారణం ఏమై ఉండవచ్చు?

జ. ఊర్లో సౌకర్యాలు పెరిగాయి. దగ్గరలో రొయ్యలు, చేపల చెరువులు, రొయ్యల ప్రాసెసింగ్ కంపెనీలు రావడంతో పనులు దొరుకుతున్నాయి. దానితో జనాభా కూడా పెరిగారు.

* ఉండవలసిన సదుపాయాలు ఏవి లేవు?

* సామాన్యమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నప్పటికీ నీ, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్, వైద్య పరీక్షల నిమిత్తం లాబరేటరీలు, ఉన్నత పాఠశాల తర్వాత విద్యను కొనసాగించడానికి కళాశాల చదువు ఇక్కడ లేవు. అదే విధంగా పెళ్లిళ్లు చేసుకునే

కళ్యాణ మండపం, కాన్ఫరెన్స్ హాల్స్, హోటల్స్ వంటివి కూడా అందుబాటులో లేవు. ఇవేవీ సాధారణ దైనందిన జీవనానికి అత్యవసరం కాకపోయినా అవి కూడా ఉంటే ఇది నగరంగా రూపుదిద్దుకునే అవకాశం ఉన్నది.

## ముగింపు / విశ్లేషణ :

ఈ క్షేత్ర పని మరియు దానిని ప్రాజెక్టు వర్కుగా స్వీకరించి వ్రాయడం వలన నేను గ్రహించిన విషయం ఏమనగా - ఒక ప్రాంతం మంచి నివాస ప్రాంతంగా మారాలంటే

1. అది భౌగోళిక పరంగా అనుకూలమయినదిగా ఉండాలి.
2. వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలకు రవాణా సౌకర్యాలు ఉండాలి.
3. ప్రజలకు విద్య, వైద్య, వ్యాపార సదుపాయాలు అందుబాటులో ఉండాలి.
4. ఆదాయాన్ని పొందేందుకు కావలసిన ఉపాధి సౌకర్యాలు కూడా అందుబాటులో ఉండాలి.

అప్పుడే అక్కడ ఎక్కువమంది జనం నివసించడానికి ఇష్టపడతారు.

BEST SOCIAL TEACHER

BEST SOCIAL TEACHER IS THE BEST FRIEND FOR ALL THE SOCIAL TEACHERS



THE BEST SOCIAL TEACHER WHATSAAP GROUP IS RESTRICTED ONLY FOR SOCIAL STUDIES TEACHERS. IF YOU WANT TO JOIN SEND Y OUR DETAILS NAME, SCHOOL ADDRESS, DISTRICT TO 9492146689

BEST SOCIAL TEACHER

For Copies Contact:
9492146689, 9704334519